క్లుప్తంగా

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

నందికొట్కూరు: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై జడ్జి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు, రాజ్యాంగ విధులు, హక్కులు–బాలికల రక్షణ గురించి తెలుసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు వస్తే ధైర్యంగా కోర్టు ద్వారా, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. లేబర్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కూలీలు ఈశ్రామ్ కార్డు పొందాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. షేక్షావలి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వన్నూర్‌వలి, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మిడుతూరులో జగనన్నకు చెబుదాం

మిడుతూరు: స్థానిక మండల సమాఖ్య భవనం (వెలుగు కార్యాలయం) ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం (స్పందన కార్యక్రమం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్ బాబు అన్నారు. గురువారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీతోపాటు అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు హాజరవుతారన్నారు. ఏవైనా సమస్యలుంటే ప్రజలు కలిసి విన్నవించవచ్చునన్నారు.

ఘనంగా ఉర్దూ దినోత్సవం

పాములపాడు: డాక్టర్ అల్లమా ఇక్బాల్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉర్దూ దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ షేక్షాఅలీ మాట్లాడుతూ గొప్ప కవి, సామాజిక వేత్త అల్లమా ఇక్బాల్ అని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం బదారున్నిసా, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడా లోగో ఆవిష్కరణ



లోగో ఆవిష్కరిస్తున్న దృశ్యం

మిడుతూరు: స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఇంగ్లిష్ మీడియం స్కూలు ఆవరణలో 67వ స్కూలు ఫెడరేషన్ అండర్ 14 బేస్‌బాల్ ఆటల పోటీల క్రీడా లోగోను ఎంఈఓ –2 శ్రీనాథ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాతా రమేష్ రెడ్డి, జెడ్పీ పాఠశాల హెచ్ఎం సాయి తిమ్మయ్య ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 21 వ తేదీ వరకు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్ 14 క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకిరణ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, జాయింట్ సెక్రటరి నాగేశేషులు, బేస్‌బాల్ కోచ్ ప్రసాదు, నాయకులు అయ్యపురెడ్డి, నాగిరెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



వైద్య శిబిరంలో స్టాల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆత్మకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, 16, 19 వ వార్డుల కౌన్సిలర్లు విజయచౌదరి, ముర్తుజాపేర్కొన్నారు. పట్టణంలోని 7 వ సచివాలయ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ స్టాల్స్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తిమోతి, షఫి, డీలర్ రమణ, షాలు పైల్మాన్, రఫి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దుద్యాల గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కొత్త ముచ్చుమర్రిలో మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు



బొల్లవరంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చెరుకుచెర్ల గ్రామంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి



80 బన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- నాలుగున్నరేళ్ల వైఎస్ఆర్‌సీపీ పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి
- పల్లెకు పోదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



బానకచెర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం మండలంలోని బానకచెర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామాల్లో ఎంత మందికి మంజూరైందో తెలుసుకునేందుకు డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. బానకచెర్ల గ్రామంలో వివిధ వర్గాల ప్రజలకు 33 పథకాలకు సంబంధించి రూ.13,71,20,206 లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రం బాగుండాలనే తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఇతర పార్టీలు ఎన్నికల ముందు మేనిఫెస్టోను బుక్‌లెట్ల రూపంలో ముద్రించి అమలు చేసిందిలేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి 4 పేజీల మేనిఫెస్టోను రూపొందించి అందులో చెప్పిన ప్రతి హామీని పక్కాగా అమలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలోనే 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. చేసిన మేలును ఇంటింటికి వెళ్లి తెలియజేసేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఎమ్మెల్యేకు సన్మానం

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని 86 సచివాలయాల పరిధిలో 162 రోజుల్లో పూర్తి చేయడం హర్షించదగ్గ విషయమని ఎంపీడీఓ గోపీకృష్ణ, తహసీల్దార్ రత్నరాధిక అన్నారు. గురువారం వారు సచివాలయ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్‌ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, ఎంఈఓ బాలాజీనాయక్, ఈఓపీఆర్డీ శ్రీనివాసులునాయుడు, ఏపీఓ విలమ్మ, ఏపీఎం అనురాధ, వేంపెంట సర్పంచు మాణిక్యమ్మ, మద్దూరు ఎంపీటీసీ బషీరాహ్మద్, కో ఆప్టెడ్ సభ్యుడు ముర్తుజావలి, పీఎంసీ చైర్మన్ షేక్షాఅలీ, పాల్గొన్నారు.

కొత్తపల్లి: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి అన్నారు. దుద్యాల గ్రామంలో సచివాలయం వద్ద సర్పంచు చందమాల శోభలత, ఎంపీడీఓ మేరి అధ్యక్షతన పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికోసం రూ.3,08,19,162 లను ఖర్చు చేసిందన్నారు. ఇందులో నాడు–నేడు క్రింద రూ.1,43,82,163, గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.20,000,00 సచివాలయాలు, ఇతర కార్యాలయాలకు రూ.79,30,000, రోడ్ల నిర్మాణాలకు 5,00,000, ఇతర అభివృద్ధిపనులకు గాను రూ.60,18,000ను ఖర్చు చేసిందన్నారు. గత టీడీపీ పాలనను, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనను గ్రామస్తులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, బాబురెడ్డి, రమేష్‌బాబు, రామిరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం

పగిద్యాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. కొత్త ముచ్చుమర్రి గ్రామంలో సర్పంచ్ కాటం రాధమ్మ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి వివిధ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాల బోర్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పార్టీ శ్రేణులు నాగశేనారెడ్డి, రమేష్‌కుమార్ రెడ్డి, బోయ మధు, రాజు, రాంబాబు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి

నందికొట్కూరు రూరల్ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమవుతుందని వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి లక్ష్మీదేవమ్మ, ఎంపీడీఓ శోభారాణి, ఈఓఆర్డీ సంజన్న, ఎంపీటీసీలు, నాగేశ్వరరావు, సురేష్, నాయకులు నాగభూషణం, కాంతారెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేద్దాం

పాములపాడు: అందరం కలిసి సైనికుల్లా పని చేద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ రామలింగేశ్వర రెడ్డి వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులకు చెప్పారు. గురువారం మండలంలోని బానకచెర్ల గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిట్టకందాల సర్పంచు నారాయణ, తుమ్మలూరు సర్పంచు వరప్రసాద్, మద్దూరు సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ గోపాల్, మాజీ సర్పంచు బాలునాయక్, మాజీ సొసైటీ చైర్మన్ రమణారెడ్డి, నాయకులు ఉశేన్, ప్రభాకర్, రామకృష్ణ, దరగయ్య, ఓబన్నగౌడు, శేఖర్, నాగేషులు, చలమారెడ్డి, శంకర్‌గౌడు, దరగయ్య పాల్గొన్నారు.

అవినీతికి ఆస్కారం లేకుండా పథకాల అమలు

జూపాడుబంగ్లా: అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీడీఓ నూర్జహాన్, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని 80 బన్నూరు గ్రామంలో సర్పంచ్ శ్యామలమ్మ అధ్యక్షతన పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు 'జగనే ఎందుకు కావాలంటే', 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాలకు సంబంధించిన డిజిటల్ బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నానిరెడ్డి(మద్దిలేటిరెడ్డి), చెన్నారెడ్డి, దొడ్డాసుధాకర్, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, కృష్ణారెడ్డి, గోకారి, హేమశేఖర్‌రెడ్డి, మండడి సతీష్‌రెడ్డి, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, సూదిరెడ్డి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరుకుచెర్ల గ్రామంలో..

మిడుతూరు: చెరుకుచెర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని సర్పంచ్ మరియమ్మ అధ్యక్షతన నిర్వహించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలకు పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ చైర్మన్ నాగతుల సిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబీరసూల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి, ఉపసర్పంచ్ పేరెడ్డి నారాయణరెడ్డి , కోఆప్షన్ మెంబర్ మౌలా, ఈఓఆర్డీ ఫక్రుద్దీన్, నాయకులు వనం వెంకటరెడ్డి, పేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రజలను వంచించారు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: టీడీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేశారని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఏబీఎం పాలెంలోని 1వ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు మున్సిపల్ చైర్మన్, వైస్ ప్రశాంతి, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రహత్, జేసీస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, గృహరథసారథులు డిస్‌ప్లే ద్వారా వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను మున్సిపల్ చైర్మన్ ఆవిష్కరించారు.అంతకు ముందు ఆయన మాట్లాడుతూ 1వ, 22వ వార్డుల్లో లబ్ధిదారులకు రూ. 14,35,83, 798 కోట్లు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్‌బేగ్, సులోచనమ్మ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీపై ఉద్యమిద్దాం

వెలుగోడు: కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వంపై ఉద్యమిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏసురత్నం పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజా రక్షణ భేరీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం సభ్యుడు ఏసురత్నం మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. దేశంలో సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 15వ తేదీ విజయవాడలో తలపెట్టిన ప్రజా రక్షణ బేరీ యాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వి నాగమోహన్, ప్రజా సంఘాల నాయకులు వెంకటయ్య, కిషోర్, కృష్ణ, నూరుల్లా, రహంతుల్లా, ఎర్ర భాష, రామకష్ణ, సుబ్బయ్య, ఖాదర్ బాషా, జి భాష, భాస్కర్, కరీముల్లా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

అవీ–ఇవీ

దత్తాత్రేయస్వామికి విశేషపూజలు

శ్రీశైలంటెంపుల్ : లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేష పూజలు నిర్వహించింది. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించి అనంతరం దత్తాత్రేయ స్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించింది.

నేడు ఆత్మకూరులో ఎమ్మెల్యే పర్యటన

ఆత్మకూరు: ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్‌తండా గ్రామంలో మాజీ ఎంపీపీ బాలజీనాయక్ కూతురు వివాహ వేడుకలకు హాజరవుతారని చెప్పారు. సాయంత్రం అర్బన్ కాలనీ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. నాయకులు , కార్యకర్తలు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తే క్రిమినల్ కేసులు

నందికొట్కూరు: ప్రభుత్వం పేదలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు తప్పవని ఎస్ఐ ఎన్వీరమణ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని షికారి పేట వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను ఎస్ఐ పట్టుకున్నారు. ఆటో, బియ్యంను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న నాగేశ్వరరావు, దూదేకుల షేక్షావలిపై కేసు నమోదు చేశారు.

సమారాధన సమ్మేళనం

వెలుగోడు: ధర్మ గురు హతీరామ్ బావాజి సమాధి దివస్ సందర్భంగా తిరుపతిలో ఈ నెల 10, 11వ తేదీల్లో సమారాధన సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బంజార ధర్మ రక్షా సమితి నాయకులు నగేష్ నాయక్, బద్దెనాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం పట్టణంలో బంజారాల సమావేశం నిర్వహించారు. బీడీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు లాలు నా యక్ , నాగరాజు నాయక్ , బాలు నాయక్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీయం

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం డయల్ యువర్ డీయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో డీఎం మహేంద్రులు తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య సెల్ 9959225801 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

జూపాడుబంగ్లా: మిరపలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏరువాక కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ సరలమ్మ తెలిపారు. గురువారం మండలంలోని పారుమంచాల గ్రామంలో పుల్లంరాజు అనే రైతు సాగుచేసిన మిరప పంటను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏఓ ప్రభావతమ్మ, రైతులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరీని జయప్రదం చేయండి

పాములపాడు: ఈ నెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణభేరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం కార్యదర్శి సామన్న, సీనియర్ నాయకులు రామేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ప్రజా రక్షణభేరీ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అవలంబిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి సేవలు మరువలేనివి

ఆత్మకూరు: కమ్యూనిస్టు నేత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి సేవలు మరువలేనివని సీపీఐ తాలూక కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని గౌడ్‌సెంటర్‌లో కామ్రేడ్ పుల్లారెడ్డి 40 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లా రెడ్డి తన జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం అంకితం చేసిన ఆదర్శమూర్తి అని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రతాప్, మూర్తి, స్వామి, ప్రశాంతకుమారి, శాంతి, అహ్మద్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

నందికొట్కూరు: వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణులు ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జవ్వాజి సువకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష కోసం వచ్చిన గర్భిణులకు ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్ట్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీమా సహాయం అందజేత

మిడుతూరు: కడుమూరు గ్రా మానికి చెందిన బాల క్రిష్ణ అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 10 వేలు సర్పంచ్ జీవరత్నం అందజేశారు.

పేదల ఇంటిముంగిటకే పథకాలు

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్ పాలన
- ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ నాయకులు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి విశేష స్పందన



ఆత్మకూరులో మా నమ్మకం నువ్వే జగన్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు



అబ్దుల్లాపురంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి



అబ్బీపురంలో జెండావిష్కరణ చేస్తున్న నాయకులు



బండిఆత్మకూరులో సంక్షేమ పథకాల చార్టును విడుదల చేస్తున్న ఎంపీపీ, నాయకులు

ఆత్మకూరు: గతంలో ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పథకాలు పేదల ఇంటిముంగిటకే చేర్చుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్ , జేసీ నాయకులు సుల్తాన్ పేర్కొన్నారు. పట్టణంలోని 1 వ సచివాలయ పరిధిలోని ఎస్బీజీ పాలెం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తూ ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 1 వ సచివాలయం పరిధిలో ఉన్న లబ్ధిదారులకే రూ.24,30,28,452 అందిందన్నారు. కులం ,మతం,రాజకీయం చూడకుండా పథకాలు వర్తింపజేస్తున్నారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని వైఎస్ జగన్ తీసుకొచ్చారన్నారు. సీఎం మాట ఇచ్చారంటే తప్పరన్నారు. ఇప్పటికే గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. పింఛన్ పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యేశిల్పా చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోఅభివృద్ధి పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్ బ్రోచర్లు, బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం అమ్మవారి శాల వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి సీయం జగన్‌మోహన్‌రెడ్డికి ,ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి జై అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ నాయకులు తిమోతి, జయకృష్ణ, పార్వతి,బాలస్వామియాదవ్, షఫివూన్,జెడ్పీటీసీ కురుకుందశంకర్‌రెడ్డి,కన్వీనర్లు,గృహసారథులు, మున్సిపల్ అధికారులు,సచివాలయఉద్యోగులుపాల్గొన్నారు.

అవినీతి లేని పాలన కావాలంటే జగనే మళ్లీ రావాలి అబ్దుల్లాపురంలో ..

వెలుగోడు: రాష్ట్రంలో అవినీతి లేని పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం అబ్దుల్లాపురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. సచివాలయ పరిధిలో మొత్తం సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన మొత్తాన్ని తెలియజేస్తూ 'సంక్షేమ పథకాల బోర్డ్' ను ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ జెండాను ఆవిష్కరించి, ఇంటింటా అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ మండల కన్వీనర్ దేశం తిరుపంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, మండల కార్యదర్శి కె.రామ్మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, అమీర్ అలీఖాన్, సర్పంచ్ అంబాల నాగలక్ష్మమ్మ, ఎంపీడీఓ షేక్ అమానుల్లా, వైఎస్ఆర్‌సీపీ యూత్ నాయకుడు షంషీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ రాజ్యం

మహానంది: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సంక్షేమ రాజ్యం సాధ్యమని మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, జెడ్పీటీసీ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా పాలమహేశ్వరరెడ్డి అన్నారు. అబ్బీపురం గ్రామంలో సర్పంచ్ శవ్వా శ్రీలక్ష్మీ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ శవ్వా శరభారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి అబ్బీపురం గ్రామంలో రూ. 15,46,13,405 మేరకు లబ్ధి చేకూరిందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల సునీత, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు సాగేశ్వరరెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, బాలవెంకటరెడ్డి, మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

బండిఆత్మకూరు మండలంలోని బండిఆత్మకూరు సచివాలయం–1 పరిధిలో గురువారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కార్యక్రమాలు కొనసాగించారు. బండిఆత్మకూరు–1 సచివాలయం పరిధిలో రూ. 25, 06, 54, 631 లబ్ధి చేకూరినట్లు ఎంపీపీ సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య, ఉపసర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ శివలింగం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలమద్దిలేటి, నాయకులు బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే నివాళి

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లాకు చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు కిరణ్‌కుమార్‌రెడ్డి తల్లి లక్ష్మీదేవమ్మ(73) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ జూపాడుబంగ్లాకు చేరుకొని లక్ష్మీదేవమ్మ పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

గదుల నిర్మాణానికి విరాళం

మహానంది: గాజులపల్లె గ్రామంలోని శ్రీ మౌలాలి స్వామి మఖానం వద్ద నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ నేతలు ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత గజ్జా పెద్ద రామసుబ్బయ్య, మదాసి కురువ రిజర్వేషన్ పోరాట సమితి శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ గజ్జా పెద్ద పక్కీరయ్య గురువారం రూ. 25వేలు అందించారు.

ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

ఆత్మకూరు: ప్రజలు , కార్మికులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక కోర్టులో గురువారం జాతీయ న్యాయ సేవల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి న్యాయ సేవలు అందించాలనే ఉద్దేశంతో సుప్రీం కోర్టు నవంబర్ 9 న ఉచిత న్యాయ సేవలు ప్రారంభించిందన్నారు. ప్రధానంగా ప్రజల కు, కార్మికులకు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి ఉచిత న్యాయ సేవలు అందించాలని చెప్పా రు. ఇందుకోసం న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి తేజా సాయి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కేశవ రెడ్డి, బాలురాజేంద్రప్రసాద్, న్యాయవాదులు మాణిక్యరావు, హుస్సేన్‌మియా పాల్గొన్నారు.